సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

శుక్రవారం ఫిబ్రవరి
2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


# ప్రశాంతంగా పట్ట భద్రుల ఎన్నికలు





ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో మెదక్-నిజామాబాద్- అదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ



ఎన్నికల కేంధ్రాన్ని తనిఖీ చేస్తున్న మంచిర్యాల జల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లాలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించి, నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాస్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు,181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో (ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, వెలుతురు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతను తెలుసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు 88.47శాతం, పట్టభద్రులు6.8శాతం సాయంతం వరకు ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. శిరీష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని ఆసిఫాబాదు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్.పి. శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్, వెలుతురు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి వరసలో నిలబడి ఉన్న వారికి చిట్టీలు అందించి వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 26వ తేదీన పోలింగ్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని అవసరమైన ఏర్పాట్లు చేశారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళని పరిశీలిస్తున్నామని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భద్రతా చర్యల మధ్య కరీంనగర్ లోని స్ట్రాంగ్ రూముకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో పట్టబద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం 17పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణ కొరకు 19 మంది ప్రిసైడింగ్ అధికారులు, 87 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు,17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడంజరిగిందని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధ్యాయులు 470మంది,పట్టభద్రులు 6137 మంది తమ ఓటు హక్కురు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఆసిఫాబాదు ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ప్రశాంతంగా పట్ట భద్రుల ఎన్నికలు

ఆదిలాబాదు జిల్లా ఎన్నిక అధికారి,కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంధ్రాలలో ఓటు హక్కును వినయోగించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. నాలుగు గంటల వరకు ఉపాధ్యాయులు 92,78 శాతంగా,పట్టభద్రులు 69.47శాతంగా నమోదు కావడం జరిగిందని అన్నారు.

నిర్మల్ జిల్లా ఎన్నిక అధికారి,కలెక్టర్ అబిలాష అభినవ్ మాట్లాడుతూ పోలింగ్ జరిగే కేంధ్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందని,ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ శాతం 81 శాతంగా నమోదు కావడం జగిందని అన్నారు.




ఎన్నికల కేంధ్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అబిలాష అబినవ్

# త్రుటిలో తప్పిన ప్రమాదం

**- బస్ డ్రైవర్‌కు గాయాలు**



**గుడిహత్నూర్ ఫిబ్రవరి 27 మేజర్ సూర్య న్యూస్ :**

ఆదిలాబాద్‌కు 70 మంది ప్రయాణికులతో బయలుదేరి వెళుతున్న బస్సుపై గుడిహత్నూర్ మండలంలోని తోషం పూనాగూడా సమీపంలో రహదారిపై ఆకస్మికంగా బస్సు పై చెట్టు విరిగిపడడంతో అప్రమత్తమైన డ్రైవర్ రామస్వామి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సురక్షితంగా కాపాడాడు. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు ధ్వంసమై బస్సు డ్రైవర్ రామస్వామికి స్వల్ప గాయాలయ్యాయి. సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు డ్రైవర్‌కి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎఎస్పీ రాజేష్ మీనా**

**సోన్, ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలో పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని మండల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 591 ఓటర్లకు గాను 458 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తం76.7 శాతం పోలింగ్ అయినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 44 మంది ఓటర్లకు గాను 43 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి రాజేష్ మీనా సందర్శించి పరిశీలించారు. సోన్ పిహెచ్సి సిబ్బంది పోలింగ్ కేంద్రంలో సేవలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిఐ నవీన్ కుమార్,ఎస్సై గోపి,పోలీస్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్,ఆసుపత్రి సిబ్బంది,అంగన్వాడి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**జైనూర్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లాలోని జైనూర్, కెరమెరి మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్, వెలుతురు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి వరసలో నిలబడి ఉన్న వారికి చిట్టీలు అందించి వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.



అనంతరం జిల్లా కలెక్టర్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**అదిలాబాద్ (ఉట్నూర్ ),ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**
ప్రజాస్వామ్య బద్దంగా పట్టభద్రులు,ఉపాధ్యాయులు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటనే ఆయుధాన్ని వినియోగించుకోవడానికి నూతన ఉత్సాహంతో, ముందుకు వచ్చి ప్రజాస్వామ్యంను కాపాడటంలో



భాగస్వాములు అవుతున్నారని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధానంను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రూపొందించి,ప్రజలందరికి నిజమైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడానికి ఓటనే ఆయుధాన్ని అందించారని,ప్రతి ఒక్క పట్టభద్రుడు ,ఉపాధ్యాయుడు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ సోయం బాపురావు

**ఆదిలాబాద్ (ఇంద్రవెల్లి ), ఫిబ్రవరి 27సూర్య మేజర్ న్యూస్**
ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన నాగోబా ఆలయాన్ని మాజీ ఎంపీ సోయం బాపూరావు దర్శించుకున్నారు





ఆలయానికి చేరుకున్న సోయం బాపూరావు ను ఆలయ అర్చకులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు అనంతరం అర్చకులు శాలువాతో సన్మానించారు సోయం బాపూరావు మాట్లాడుతూ దేవుని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,మహా శివరాత్రిని పురస్కరించుకొని నాగోబా ఆలయాన్ని దర్శించుకొని దేవుని ఆశీస్సులు తీసుకున్నానన్నారు దర్శనం అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎంపీ వెంట నాగోబా పిటాధిపతి మెస్రం వెంకట్ రావు, ఆలయ చేర్మెన్ మెస్రం ఆనంద్ రావు, ఎంప్లాయి సంఘం అధ్యక్షుడు కొట్నాక్ కోసేరావు, మాజీ సర్పంచ్ మెస్రం నగ్నత్ స్థానిక నాయకులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించినకలెక్టర్, ఎస్పీ

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్:**
పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని మండల పరిషత్తు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మరియు కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



ఎమ్మార్వో కవితతో మాట్లాడి ఓటరు వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

## ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ (ఇంద్రవెల్లి) ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**
ఇంద్రవెల్లి మండలం లోని ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షిషా ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్‌తో పాటు సి ఏచ్ ఓ సందీప్ పి హెచ్ ఎన్ జ్యోతి, సూపర్వైజర్ సురేష్ ,ఏం ఎల్ హెచ్ పి పూజలు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అదనపు డీఎంఎచ్ ఓ మనోహర్‌తో ఫోన్లో మాట్లాడుతూ విధులకు గైర్హాజరైన వారి పై ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లవేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు ఆసుపత్రి లోని మెడిసిన్ స్టోర్ రూమ్, ఒపి తో పాటు ప్రసవాల గది, ప్రాథమిక పరీక్ష గది, ఈసీజీ గదులను,ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయా లేదా, ఐరెన్ పోలిక్ మాత్రలు పాఠశాలలలో ప్రతి వారం అందించాల్సి ఉంటుందనీ, విద్యార్థులకు ఇరన్ పొలిక్ మాత్రలు ఇస్తున్నారా లేదా, తదితర వివరాలను డాక్టర్ పూజిత ను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్‌లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు, సిబ్బంది ఉన్నారా, లేరా ? పరిశీలించి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి నరేందర్‌ను ఆదేశించారు. ఆస్పత్రిలో వైద్య సేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలనీ, గర్భిణీ ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. అనంతరం టాయిలెట్ ను పరిశీలించగా శుభ్రంగా లేకపోవడం తో అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, రజినీకాంత్, డీఎంఎల్టీ అన్సారి, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్న పట్టభద్రులు

**మామడ ,ఫిబ్రవరి27,సూర్య మేజర్ న్యూస్**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటుని మామడ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్న డీసీసీ అధ్యక్షుడు కూచడి




శ్రీహరి రావు,మాజీ జడ్పీటీసీ రఫీ సామ వికాస్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, మునిర్ మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**తిర్యానీ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి, మండలంలోని శ్రీ సంగమేశ్వర శివాలయం గుడి గుట్ట గుడిపేట్ లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో మొత్తం 14జట్లు పాల్గొన్నాయి. మంచిర్యాల జిల్లా కాసిపేట్ మండలం దేవాపూర్ టీం మొదటి బహుమతి గెలుపొందారు , రెండవ బహుమతి గుడిపేట్ టీం



గెలుపొందారు. బహుమతులు పంపిణీ చేసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు ఆత్రం భీర్ష, మడావి భీమ్రావు,మడావి వెంకట్ రావు, కొట్నాక్ పైకు,ఆత్రం చందన్ షా తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం - ఎమ్మెల్యే పాయల్ శంకర్


**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరించవద్దని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని .నస్పూర్ మంచిర్యాల కేంద్రాల్లో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన మండిపడ్డారు. ఓటు వేసిన ఓటర్లు భాజపా గెలుస్తుందని చెబుతుండడంతో ఓటమిని ఒప్పుకోలేని కాంగ్రెస్ నాయకులు గందరగోళం సృష్టించాలని ఉద్దేశంతో పోలీసుల సాయంతో నస్పూర్ లో సుగుణాకర్ ఎస్ఐ భాజపా కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం తోపాటు పోలీస్ స్టేషన్‌కు తరలించడం మంచిది కాదని ఆయన అన్నారు .అదేవిధంగా గోదావరిఖనిలో న్యాయవాదులు భాజపాకు మద్దతుగా ఉండడంపై గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి న్యాయమూర్తులతో దురుసుగా వ్యవహరించడం పై ఆయన మండిపడ్డారు. అధికార పార్టీ అండదండలతో అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టబద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని విషయాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ గుండాలు కేంద్రాల్లో అలజడి సృష్టించడం, ఓటర్లకు డబ్బులు పంచడం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలన గమనించిన మేధావి వర్గమైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే శాసనమండలిలో గొంతు ఎత్తి నిలదీయాలన్న భాజపా అభ్యర్థులే సరైన వారిని గుర్తించి ఓటు వేశారని ఆయన అన్నారు.



# “శివరాత్రి సంస్కృతిక” వేదికలో ఆకట్టుకున్న శాన్విత నృత్య ప్రదర్శన

### ... కూచిపూడి లో రాణిస్తున్న.... చిన్నారి .... దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ప్రశంసలు అందుకున్న... తుమ్మల . శాన్విత








మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయం ( కాలేశ్వరం) లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించిన సంస్కృతిక వేడుకలలో కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన తుమ్మల. శన్విత (కూచిపూడి) నృత్య విభాగంలో ప్రదర్శన ఇచ్చి పలువురు ప్రశంసలు అందుకున్నారు.దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈవో బుర్రి శ్రీనివాస్ లతోపాటు అధికారుల ప్రశంసలు అందుకున్నారు చిన్నతనంలోనే కూచిపూడి నిత్యంలో రాణిస్తున్న శాన్విత మరెన్నో కళా ప్రదర్శనలు ఇచ్చి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని వారు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్న నేటి సందర్భంలో ప్రాచీన కళలలో రాణించడంలో ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను గురువులను అభినందించారు.అనంతరం శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. కాగా ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, కాళేశ్వరం ముక్తిశ్వర స్వామి ఆలయ ఈవో బుర్రి శ్రీనివాస్ శ్రీకృష్ణ డాన్స్ మ్యూజికల్ అకాడమీ (వరంగల్) ఆర్గనైజర్ భ్రమరాంబ,ప్రముఖ జానపద గాయకులు తుమ్మల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించిన - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానుసారంగా ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రాలలో నమోదైన పోలింగ్ శాతం వివరాలను తెలుసుకోవాలన్నారు. అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పరిశీలించిన కలెక్టర్, సీపీ

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ప్రభుత్వ జడ్పీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం సీపీ శ్రీనివాస్, ఎమ్మార్వో దిలీప్



కుమార్ లు పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సదుపాయాల గురించి వాకబు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.అంతకుముందు రామగుండం సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీ ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉన్నట్టు తెలిపారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ సీ పీ లు, సీఐ లు, ఎస్సై లు సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రత చర్యలు



చేపట్టామన్నారు. అంతకుముందు స్థానిక తహసీల్దార్ దిలీప్ కుమార్ పోలింగ్ కేంద్రాలలో పలుమార్లు తనిఖీ చేసి ఓటర్ల కు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వయోభారంతో బాధడుతున్న వారిని, దివ్యాంగులు కూడా ఓటు వేసే విధంగా తహసీల్దార్ దిలీప్ కుమార్ సహకరించారు. ప్రశాంతంగా పోలింగ్ జరుగడంలో ఎస్సై పీ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్త్ నిర్వహించారు.

### శాసనమండలి పోలింగ్ సరళిని

## పరిశీలించిన ఆర్డీవో రత్నా కళ్యాణి

**సారంగాపూర్, ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

శాసనమండలి ఎన్నికల్లో ఉత్సాహంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు




తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుకు వచ్చారని ఆర్ డి ఓ రత్నా కళ్యాణి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధానాన్ని పరిశీలించి.పోలింగ్ సరళిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేశారు. ఆర్డీవో వెంట ఎంపీడీఓ లక్ష్మీకాంత్ ఉన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన ఎంపీ ఓ హాజిజ్ ఖాన్

**సారంగాపూర్, ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలో త్రాగునీరు అన్ని కాలనీలో రావడం లేదని, వచ్చిన సరిపోవడం లేదని గ్రామ యువకులు ఆందోళన చెందాగా నీటి కొరత విషయంపై సూర్య దినపత్రిక విలేఖరి టేకులపల్లి భోజన్న(దరువు) సారంగాపూర్ గ్రామ స్పెషల్ ఆపిసర్ ఎంపీ ఓ హాజీజ్ ఖాన్ కు ఫోన్ ద్వారా సమాచారం అందిచగా వెంటనే త్రాగునిరు ట్యాంకు దగ్గరకు వచ్చి పరిశీలించి ప్రస్తుత నీటి ట్యాంక్ ని కొన్ని రోజులు కొనసాగించుకోవచ్చని ట్యాంకు చుట్టూ ముందు జాగ్రత్తగా ఫెన్సింగ్ వైర్ ఏర్పాటు చేస్తామని మనుషులు జంతువులు ఇటువైపు రావద్దని గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించలని కోరారు.అన్ని కాలనీ ల నీటి సమస్యను ముందుకు తీసుకువచ్చిన కొత్తూరు రాము కు గ్రామస్తులు అభినందించారు. వీరి వెంట గ్రామ కారోబారి ఉమా మహేష్ దిశా ఫౌండేషన్ సభ్యులు సైదు రాజు పెద్దేవర్ కృష్ణ గ్రామ సభ్యులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## పేకాట స్థావరం పై పోలీసుల ఆకస్మిక దాడి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలోని నమ్మదగిన సమాచారం మేరకు ముత్యాల



ప్రదీప్ అనే అతని ఇంట్లో కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 11మంది పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి రూ. 38, 290/- రూపాయల నగదు, 4 మోటార్ సైకిల్ లు, ఒక కారు, 11 సెల్ పోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగినది తెలిపారు.

### జాతీయ క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన గౌడ సంఘం నేతలు

**తాండూర్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐబి చౌరస్తాలో గురువారం రోజున మోకు దెబ్బ జాతీయ క్యాలెండర్ను గౌడ సంఘం నేతలు ఆవిష్కరించారు.అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ్ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ యొక్క ప్రత్యేకతను వివరిస్తూ ఈ యొక్క క్యాలెండర్ను ప్రతి సంవత్సరం ఆవిష్కరిస్తామని సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గౌడ కుల హక్కులపై పోరాటాలు చేసిన సందర్భాలను రాజకీయాలకతీతంగా ఈ యొక్క క్యాలెండర్‌లో పలు సందర్భాలను పొందుపరచి ఈ యొక్క క్యాలెండర్ ను ఆవిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు శంకర్ గౌడ్, భాస్కర్ గౌడ్ ,పున్నం గౌడ్,నవీన్ గౌడ్,మాజీ ఎంపీపీ పూసల ప్రణయ్,టైలర్ సుదాకర్ ,అహేమదుల్ల ,రత్నకర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక భరోసా అందించిన అభ్యుదయ ఫౌండేషన్

**జైనూర్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ పేదింటి ఆడబిడ్డలకు అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు పెద్దన్నగా వ్యవహరిస్తున్నారని అభ్యుదయ ఫౌండేషన్ లింగాపూర్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. కొమురం భీం జిల్లా



లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు జాధవ్ సురేఖా కైలాష్ దంపతుల కుటుంబ ఆర్థిక పరిస్థితిని అభ్యుదయ ఫౌండేషన్ ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులైన జాధవ్ సుశీల్, జాధవ్ మారుతీ వివరించి, కూతురు జాధవ్ ప్రియా వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉండాలనే ఉద్దేశంతో అభ్యుదయ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు జాధవ్ కైలాష్, చవాన్ శివా, జాధవ్ జైల్సింగ్, వెలువాక శ్రీకాంత్, పార్డే ధమ్మా, టిగోటే అరుణ్, మగ్రే సుమిత్ జాధవ్ గణేష్, జాధవ్ ధరం, ఆడే రాహుల్, పవార్ ధనరాజ్, రాథోడ్ మహేష్, ఆడే ప్రవీణ్ ద్వారా తమవంతుగా రూ.11వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను అమ్మాయి తల్లిదండ్రులు జాధవ్ సురేఖా కైలాష్, నానమ్మ జాధవ్ ఝూలిబాయి గురువారం అందజేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన అభ్యుదయ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు ఆడబిడ్డ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లింగాపూర్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు లింగాపూర్ అభ్యుదయ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పెద్దన్నగా వ్యవహరిస్తూ, తనవంతుగా ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. సామాజిక సేవలో భాగంగా అభ్యుదయ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాధవ్ సుశీల్, జాధవ్ శ్రీనివాస్, జాధవ్ మారుతీ, జాధవ్ అజేశ్, రాథోడ్ మోహన్, రాథోడ్ భారత్, చవాన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు

**రెబ్బెన ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి మెదక్,నిజామాబాద్,కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన ఓటింగ్ ప్రక్రియలో



మండలంలోని పట్టభద్రులంతా హెూటక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళి ఉదయం కొద్దిగా మందకొడిగా సాగినప్పటికీ క్రమేపా పుంజుకుంది తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు. పోలింగ్ చిట్టీల్లేని అభ్యర్థులకు చిట్టీల అందించి సాయ సహకారాలు అందించారు.

## తిర్యానిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిలు

**తిర్యాని,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక జెడ్ పి పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 20మంది ఓటర్లకు గాను 19 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 95శాతం పోలింగ్ నమోదు అయిందని అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 223 మంది ఓటర్లకు గాను 168 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 75శాతం పోలింగ్ నమోదు అయినట్లు తిర్యాని తహశీల్దార్ సూర్యాప్రకాశ్ తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జిల్లా ఏ ఎస్ పి చిత్తరంజన్ రెబ్బెన సిఐ బుద్దే స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం సమీపంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలోని






శాసనమండలి ఎన్నికల కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్ని వసతులను, పోలీసు బందోబస్తును ఆయన పరిశీలించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ శాతపు వివరాలను నమోదు చేసి అధికారులకు అందజేయాలన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఇచ్చోడ పట్టభద్రులు, ఉపాధ్యాయులు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల లో జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు ఏర్పాటుచేశారు. పోలింగ్ బూత్ లో




గురువారం రోజున ఉదయం 8 గంటల నుండి మొదలుకొని సాయంత్రం 4 వరకు కొనసాగిన ఎమ్మెల్సీ ఓటింగ్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సూచించిన సూచనలు పోలింగ్ బూత్ నుండి 200 నుండి 300 మీటర్ల వరకు జనాలు కుమ్మిగూడ కుండా 144 సెక్షన్ అమలు చేశారు. వాహనాలు సైతం దూరంగా ఉంచాలని సూచించారు. ఇచ్చోడ ఎస్ఐ తిరుపతి ఆదేశాలను అనుసరించి తనదైన శైలిలో ప్రత్యేక పోలీసు బందోబస్తు లో ప్రశాంతంగా కొనసాగిన ఎమ్మెల్సీ ఓటింగ్.

# యువత క్రీడల్లో రాణించాలి

### - బిజెపి సీనియర్ నాయకులు పతాని నర్సయ్య

**సారంగాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ ఆలూర్ గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ యువకులు నిర్వహించారు. క్రీడల్లో 6 టీం లు పోటీ పడగా ఆలూర్ అండర్స్ టీం మొదటి బహుమతి గెలుచుకున్నారు.వారికి గ్రామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పతని నర్సయ్య 10000 రూపాయలు క్రీడ అభివృద్ధి కొరకు మొదటి బహుమతి యూత్ సభ్యులకు అందజేశారు. క్రీడాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ముందుండి సహకరిస్తానని తెలిపారు.పతాని నర్సయ్య కు గ్రామ యువకులు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శివనామస్మరణంతో ఓరెత్తిన ఝరి

**తలమడుగు ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి సందర్భంగా తలమడుగు మండల వ్యాప్తంగా ఆ కైలాస మహా శివుడి నామస్మరణంతో వెలుగొంది. తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలోని అతి పురాతనమైన శివాలయంలో మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శివ పల్లకిరి



గ్రామపురవీధులలో తీసుకువెళ్లి భక్తులకు కనువిందుపరిచే విధంగా శివుడి భక్తులు సాంస్కృతిక మృత్యాలు వేస్తూ శివరాత్రిని వైభవంగా జరుపుకున్నారు ఈ గ్రామంతోపాటు తలమడుగు నందిగామ చర్లపల్లి ఆయా గ్రామాలలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలను జరుపుకున్నారు భక్తులు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు భక్తులందరూ ముందు రోజు ఉపవాసం అంటూ గురువారం రోజు శివాలయం దగ్గర భోజనం చేస్తూ ఉపవాసాన్ని భక్తులు విడిచి మొక్కులను మొక్కుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చూశారు.

### ఆజాద్ ఉద్యమ స్ఫూర్తిని

# యువత పుణికి పుచ్చుకోవాలి

### - సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

చంద్రశేఖర్ అజాద్ మనస్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకోవాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె



అన్నారు. గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ సంఘం కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో స్వర్గీయ చంద్రశేఖర్ ఆజాద్ ముందు వరుసలో ఉంటారన్నారు. తెల్ల దొరల గుండెల్లో రైలు పరిగెత్తించిన సాహతోపేత విప్లవ పంథా ఆజాద్ సొంతమని అన్నారు. దేశభక్తిని అణువణువునా నింపుకొని నా చావు నా చేతుల్లోనే ఉందని, శత్రువుల చేతుల్లో చావనని అని శపథం చేసిన దీశాలి ఆయన అని అన్నారు. ఆజాద్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యుడు కల్లూరి క్రాంతి పాల్గొన్నారు.

## యాకర్ పెళ్లి గ్రామం లో ఒకే ఒక్క పట్టభద్రుడు

**సారంగాపూర్,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సారంగాపూర్ మండల్ యాకర్ పెళ్లి గ్రామానికి చెందిన వడ్లకొండ నవీన్ ఆయన అమూల్యమైన ఓటు మండల కేంద్రంలో వినియోగించుకున్నారు. విచిత్రం ఏమిటంటే ఆ గ్రామంలో పట్టభద్రుడు ఒక్కరే. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని ఓటర్ల ప్రక్రియ ప్రారంభం అయినప్పుడు పేరును నమోదు చేసుకోవాలని యువతకు సూచించారు.

## పదోన్నతి పొందిన ఏజెంట్‌కు సన్మానం

**కాసిపేట, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

పదోన్నతి పొందిన బదిలీ పై వెళుతున్న కే కె గ్రూపు ఏజెంట్ రామ దాసుని కాసిపేట గని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.2022 సెప్టెంబర్ లో మందమర్రి ఏరియా కె కె గ్రూపు ఎజెంట్ గా బాధ్యతలు చేపట్టి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న ఉత్తమ అధికారి రామ దాసుని కాసిపేట యాజమాన్యం, కార్మిక సంఘాలు, ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా పిట్ సెక్రెటరీ మీనుగు



లక్ష్మినారాయణ మాట్లాడుతూ నూతన ఎస్ డి ఎల్ తీసుకువచ్చి ఉత్పత్తి తీయడానికి ఎంతో కృషి చేశారన్నారు.ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ బొగ్గు గని ప్రభావిత ప్రాంతాలల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు దగ్గరయ్యారని అన్నారు. మేనేజర్ భుశంకరయ్య మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా అందరికి అందుబాటులో ఉంది సలహాలు సూచనలు చేసి రక్షణ,ఉత్పత్తి ముందుంచారని అన్నారు.అనంతరం జనరల్ మేనేజర్ పదోన్నతి పొందిన రామ దాసు మాట్లాడుతూ ఈ ప్రాంత ఉద్యోగులు చాలా సౌమ్యులని,పని సకాలంలో పూర్తి చేసుకోవడంలో ముందుంటారని వీరి నుండి అంతో నేర్చుకున్నానని అన్నారు.అందరి సహకారంతో మరింత ముందుకు వెళుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సుమన్,మూర్తి, దిలీప్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్, ఏఐటియూసి నాయకులు రాజేందర్,రవి,అశోక్, రంజిత్, ఐఎన్టియూసి ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్,కన్నయ్య, టిబిజి కేఎస్ బైరి శంకర్,చోల్లంకి శ్రీనివాస్, సిఐటియు డెబ్బటి తిరుపతి,ఎస్సి అసోషియేషన్ కృష్ణ,ఎస్టీ అసోసియేషన్ దరవత్ తిరుపతి,బాణోత్ తిరుపతి పాల్గొన్నారు.

## కేతేశ్వర ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**జన్నారం, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీ పరిధిలోగల శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం ఆవరణలో గురువారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణోత్తముల మధ్య శివపార్వతులకు కళ్యాణం జరగడంతో భక్తులు పాల్గొని అక్షింతలు వేసి దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం.ఆర్.నర్సింగ రావు, నిర్వాహకులు చిలువేరి నర్సయ్య, పర్ల కనకయ్య, పిల్లి మల్లయ్య, కోడిజుట్టు రాజన్న, సంద కృష్ణ, పర్ల శంకర్, పోతు సురేష్, చిలువేరి సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి పోలింగ్ సరళిని పరిశీలించిన బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్..**

శాసనమండలి ఎన్నికల్లో ఉత్సాహంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధానాన్ని పరిశీలించారు.పోలింగ్ సరళిని పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## కిరణా షాపులో దొంగతనం

**గుడిహత్నూర్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో దివ్య కిరాణం&జనరల్ స్టోర్ షాపులో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. దొంగలు కిరాణా షాప్ కౌంటర్ నుంచి 35 వేల రూపాయలు తీసుకుని వెళ్లినట్టు కిరాణా షాప్ యజమాని మద్దేవాడ్ సంజీవ్ తెలిపారు. సిఐ భీమేష్ కిరాణా షాప్ ను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## జనరల్ ఎలక్షన్స్ ను తలపించిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### - ఉద్రిక్త పరిస్థితుల నడుమ ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో జనరల్ ఎలక్షన్స్ ను తలపించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు 59 శాతం, టీచర్లు 97 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్-అదిలాబాద్ -నిజామాబాద్ - కరీంనగర్ లో ఒక టీచర్ స్థానానికి, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పోలీసుల భారీ బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టాభద్రుల స్థానంలో కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ ల మధ్య హోరాహోరీగా త్రిముఖ పోటీ జరిగింది. బ్యాలెట్ బాక్స్ లను ఎన్నికల అధికారులు భారీ భద్రత నడుమ జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు. మార్చి మూడున ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

### ఘర్షణకు దారి తీసిన టెంట్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మందమరి పట్టణంలోని సింగరేణి పాఠశాల పోలింగ్ కేంద్రం పరిధి దాటి ప్రచారం కోసం వేసిన టెంట్ ఇరువర్గాలు నాయకుల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు మధ్య చెలరేగిన స్థల వివాద ఘర్షణ పట్ల పరిస్థితి చేజారకుండా ఉండేందుకు ఎస్సై రాజశేఖర్ అక్కడి పరిస్థితులను ఉన్నత అధికారులకు తెలుపడంతో వెంటనే అక్కడకు చేరుకున్న ఎన్నికల అధికారి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, సీఐ శశిధర్ రెడ్డి లు పాల్గొని చాకచక్యంగా వ్యవహరించి ఇరువర్గాలను శాంతింపచేసి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## జన్నారంలో ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతం

**జన్నారం, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఎనిమిది గంటలకు జన్నారం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 46, 47 పోలింగ్ కేంద్రాలలో మధ్యాహ్నం వరకు మందకొడిగా ఎలక్షన్ జరగగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఓటర్లు బారులు తీరారు. పోలీస్ స్టేషన్కు వంద మీటర్లు దూరంలో ఉండాలని ఆయా పార్టీల నాయకులకు సంబంధిత అధికారులు చెప్పినప్పటికీ బిజెపి, కాంగ్రెస్ నాయకులు దూసుకురావడంతో స్థానిక ఎస్సై రాజ వర్ధన్ సిబ్బందితో వెళ్లి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటినుంచి ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఓటర్లు ఒక్కసారిగా బారులు తీరారు. స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ఉండి క్యూ పద్ధతిలో ఓటర్లను నిల్చోబెట్టి లోనికి పంపించారు. అదేవిధంగా లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, స్థానిక ఎస్సై రాజ వర్ధన్ లు పోలింగ్ కేంద్రం ప్రధాన ద్వారం తో పాటు లోపల ఉన్న బందోబస్తును పర్యవేక్షించారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటల ప్రాంతం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సైతం జన్నారం వచ్చి నాయకులు ద్వారా ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 46 పోలింగ్ కేంద్రంలో 70.35%, 47 పోలింగ్ కేంద్రంలో 76.55%, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 26 పోలింగ్ కేంద్రంలో 94.6% పోలింగ్ జరిగినట్లు ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి తెలిపారు.

## ముధోల్ శివాలయంలో భక్తులరద్దీ

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**ముధోల్, ఫిబ్రవరి 27,మేజర్ సూర్య న్యూస్**

మండలకేంద్రమైన ముధోల్‌లో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించు కొని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో గురువారం భక్తులు రద్దీ నెలకొంది. శివరా త్రి వేడుకలను పురస్కరించుకొని రెం డు రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాలు ముగిశాయి. శ్రీ పశుపతినా థునికి ఆలయ పూజారి ప్రణీత్ మహా రాజ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అన్న పూజ నిర్వహించారు. ఆలయంలో హర హర శంభో శంకర అనే నామస్మరణతో మార్మోగిపోయాయి. భక్తులు నియ మనిష్ఠలతో ఉపవాస దీక్షలను చేపట్టారు. ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ శ్రీ పశు పతినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడు రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీడీసీ సభ్యులు ఎమ్మెల్యే రామారావు పటేల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతర సందర్భంగా భక్తులకు పె ద్ద ఎత్తున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ని ర్వహించారు. అన్నప్రసాద స్వీకారా నికి దాదాపు పదివేల మంది వరకు భ క్తులు వచ్చినట్లు తెలిపారు.భక్తుల కు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను శుభ్రం చేయించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి.

## బెల్లంపల్లి డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ 66.69 శాతం.

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ 91.06 శాతం.

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డివిజన్‌లో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ 66.69 శాతం,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 91.06 శాతం ఓటింగ్ నమోదు నమోదైంది. ఈ మేరకు వివరాలను బెల్లంపల్లి డివిజన్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,ఆర్డీఓ పి హరికృష్ణ తెలిపారు.డివిజన్‌లోని బెల్లంపల్లి,కాసిపేట లో69.75, తాండూర్‌లో 69.38,కన్నెపల్లిలో 77.84, భీమినిలో 72.60, వేమనపల్లిలో 76.05, నెన్నెలలో 69 .74 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం వివరాలు మొత్తం 7 మండలాల్లో ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటింగ్ శాతం 66.99 శాతంగా నమోదైంది. మొత్తం 5263 ఓట్లలో 3527 ఓట్లు మాత్రమే పోలయ్యాయి.అదే విధంగా టీచర్ల ఓటింగ్ శాతం 91.06 శాతం నమోదైంది. మొత్తం 235 ఓట్లలో 214 ఓట్లు వినియోగించారు. ఈ 7 మండలాల్లో పట్టభద్రుల ఓటింగ్ కోసం 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, టీచర్ల ఓటింగ్ కోసం 7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బెల్లంపల్లిలో 89.76,కాసిపేట లో93.75,తాండూరులో 89.76, వేమనపల్లి, కన్నెపల్లి, భీమిని మండలాల్లో 100శాతం పోలింగ్ నమోదైంది. నెన్నెలలో 87.50 శాతం నమోదైంది.

బుగ్గ జాతరలో వాహన వేలం దారుల హల్చల్..

### - కర్రలు పట్టుకొని మరి డబ్బుల వసూల్.

### - భయభ్రాంతులకు గురవుతున్న భక్తులు.

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, మహాశివరాత్రి పురస్కరించుకొని



25, 26,27 మూడు రోజులపాటు జరిగే జాతరలో వాహనాల వేలం వాడి దక్కించుకున్న విక్కేదారులు, గత మూడు రోజులుగా జాతరకు వచ్చే వాహనదారులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మొదటి రోజు నుండి టూ విల్లర్ కు 50 రూపాయలు, ఫోర్ వీలర్ కు 100 రూపాయలు చొప్పున వసూలు చేస్తూ, మూడవ రోజు కూడా దేవాలయం కంటే కిలోమీటర్ ముందే కర్రలు పట్టుకొని, భక్తులను బేరబాను గురి చేస్తూ వసూలు సాగిస్తున్నారు. దీంతో గుడికి వచ్చే భక్తులను ఇబ్బంది కలిగించడమే కాకుండా, చుట్టుపక్కల ఉన్న ఊర్లో ప్రయాణం కూడా వెళ్లకుండా ఇబ్బందులకు ఉరి చేస్తున్నారు. ఎవరైనా సరే మూడు రోజులపాటు డబ్బులు కడితేనే ఈ దారిలో నడవాలంటే వారిని కర్రలు పట్టుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత దేవాదాయశాఖ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదంటూ భక్తులు వాపోతున్నారు. ఇలా కర్రలతో బెదిరిస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరడం కోరుకుంటున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**ముధోల్,27 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్ :**

ముధోల్ మండల కేంద్రంలోని ఉద్యోగుల పట్టభద్రుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో పట్టభద్రులు77.12 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 84.74 శాతం తమ ఓటు హక్కు వివియోగించుకున్నారని ప్రోసిండింగ్ ఆఫీసర్ శ్రీకర్ తెలిపారు. ముధోల్ మండలంలోని పట్టభద్రులు 494 ఓట్లకు గాను 381 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఇందులో 275 పురుషులు, 106మంది మహిళలు వున్నారు. ఉద్యోగుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 118 ఓటర్లకు గాను 100 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఇందులో 67 పురుషులు, 33 మంది మహిళ ఉపాధ్యాయులు వున్నారు. ఉదయం మందకొడిగా కొనసాగిన ఎన్నికలు మధ్యాహ్నం నుండి పుంజుకుంది. ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఎన్నికల సరళిని సమీక్షించారు. పోలింగ్ స్టేషన్ వద్ద సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



### జిల్లాలో వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద

# ఎన్నికల బందోబస్తు ఏర్పాటు పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**







ఎమ్మెల్సీ ఎన్నికల సందర్బంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని మిని స్టేడియం లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలీసు రూట్ మొబైల్ అధికారులు,ఆర్మడ్ అధికారులతో పోలింగ్ అధికారులను, పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్‌లకు పటిష్టమైన భద్రతతో తీసుకువెళ్లడం జరిగింది.నిర్మల్ పట్టణం, దిలావార్పూర్,కుంటాల,భైంసా పట్టణం, ముధోల్ , మామడ , ఖానాపూర్ లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రత పై ఆదేశాలు, పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ

నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 46. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 12 పట్టభద్రులు, 04 ఉపాధ్యాయ , రెండు ఒకే దగ్గర ఉన్నవి 15 పోలింగ్ కేంద్రాలు దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టారు.నిర్మల్ జిల్లాలో ఎన్నికలలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తు పోలింగ్ కేంద్రాల చుట్టూ కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ పొందుపరిచామని. ఇందులో భాగంగా ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్లు,స్ట్రైకింగ్ ఫోర్స్, టీములుగా విభజించామని వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంతో పాటు అనుకోని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామని ఇప్పటికే ప్రతి ఒక్క టీం తమ తమ స్థానాలలో విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలియజేశారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయం.సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకముగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలను విజయంగా నిర్వహించండంలో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో పోలీసులు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయము పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, అవినాష్ కుమార్ ,రాజేష్ మీన,ఇన్స్పెక్టర్‌లు ప్రేమ్ కుమార్, గోపినాథ్, నవీన్ కుమార్, సైదా రావు, మల్లేష్, ప్రవీణ్ కుమార్,ఆర్.ఐ రమేష్, ఎస్ఐ లు సంజీవ్, సందీప్, రాహుల్, కె .సందీప్, సాయి కుమార్,రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

### సింగరేణి కార్మికుడి నామినికి

## కోటి రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేత

**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరి అకౌంట్ కలిగి ఉండి ఇటీవల ప్రమాదంలో మరణం సంభవించిన సింగరేణి కార్మికుని కుటుంబ నామినికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. గురువారం పట్టణంలోని యాపల్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితీష్ గుప్తా, బ్రాంచ్ మేనేజర్ టి రజనీ బుషన్ లు నామిని అయినటువంటి మృతుని సోదరి నాగుల అశ్వినికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఆపద సమయంలో అట్టి బీమా కుటుంబానికి ధీమాగా ఉంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ లో భాగంగా ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు నాగుల సంతోష్ సోదరి నాగుల అశ్వినికి కోటి రూపాయల బీమా చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ అధికారి టి వెంకటరమణ, బ్రాంచ్ సిబ్బంది అరుణ్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తి పై దాడి చేసిన నేరస్తునికి 10000/-

## రూపాయల జరిమానా విధించిన కోర్టు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్ :**

వ్యక్తి పై దాడి చేసిన నేరస్తునికి 10000/- రూపాయల జరిమానా విధిస్తూ గురువారం కె. నిరోషా,మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్,మంచిర్యాల తీర్పు వెలువరించారాని మంచిర్యాల సబ్ ఇన్స్పెక్టర్ కిరణకుమార్ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం రావుల రాజకుమార్,ఈద శ్రీనివాస్ పేరు మీద వాయిదాల్లో వాషింగ్ మెషిన్ తీసుకోని, వాయిదా లు సక్రమంగా చెల్లించమన్నందుకు రాజకుమార్ శ్రీనివాస్ పై దాడి చేయగా,మంచిర్యాల సెకండ్ అడిషనల్ జ్యూడిషల్ మంచిర్యాల కోర్టులో కేసు విచారణ జరిపి,మేజిస్ట్రేట్ కె.నిరోషా నిందితునికి 10000/- రూపాయల జరిమానా విధించారాని ఎస్ ఐ తెలిపారు.నేరస్తునికి శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించరాని,సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల,కోర్ట్ కానిస్టేబుల్ ఎల్. శ్రీనివాస్, లైయసన్ ఆఫీసర్ చుంచు వెంకటేశ్వర్లు సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించరని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**కాసిపేట, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 762 మంది ఓటర్లలో పురుషులు 461, మహిళలు 301 గాను 533 మంది



ఓటు హక్కును వినియోగించుకున్నారు దీంట్లో పురుషులు 333, మహిళలు 200 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటింగు శాతం 69.95. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో మండలంలో 16 మంది ఓటర్లకు పురుషులు 10, మహిళలు 6 మంది ఉండగా మొత్తం 15 మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. దీంట్లో పురుషులు 9, మహిళలు 6 మంది ఉండగా ఓటింగ్ శాతం 93.75 గా నమోదు అయింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

**నస్పూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ తీగల్పహాడ్, జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్‌లో గురువారం పట్టభద్రుల ఉపాధ్యాయులఎలక్షన్స్ జరుగుతున్న నేపథ్యంలో సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్ కు విధులకు ఆటంకం కలుగజేసి , ఎలక్షన్ కోడ్ ఉల్లంగించిన పబ్బతినేని కమలాకర్ రావు, మరికొంత మంది పై కేసు నమోదు చేసినారు. పోలింగ్ బూత్ వద్ద ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి నిర్దేశించిన హద్దులు దాటి, అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్సై సుగుణాకర్‌తో వాగ్వాదానికి దిగి,అతని విధులకు ఆటంకం కలిగించినందున, ఎస్ఐ సుగుణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని సీఐ ఆకుల అశోక్ అన్నారు.

### ఆకట్టుకున్న

## కూచిపూడి నృత్య ప్రదర్శన

**నస్పూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

సీసీసీ నస్పూర్ పోలీసు స్టేషన్ ఎదురుగా నిర్వహిస్తున్న ఆయుత చండి యాగం వద్ద శివరాత్రి పర్వదినం బుధవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.నస్పూర్ కి చెందిన శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం వారు 30 మంది చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. శివరాత్రి సందర్భంగా చేసిన శివఅష్టకం , శివ తాండవం బ్రహ్మాంజలి పాటలకు చిన్నారులు వేసిన నృత్యం పలువురిని ఆకట్టుకున్నాయి. మహాశివరాత్రి పర్వదినం కావడంతో, వేదిక ప్రాంగణం అంతా వేల మంది భక్తులతో నిండిపోయనది. యాగం నిర్వాహకులు శ్రీ స్వరూపానంద స్వామి మాట్లాడుతూ,చిన్నారులు చేసిన ఈ శాస్త్రీయ నృత్యం అద్భుతమని,కేవలం నాట్యం మాత్రమే కాకుండా, వారి ఒక్క హావభావాలు, అభినయం, ఎంతో చక్కగా ఉందని, శివరాత్రి రోజున ఇలాంటి గొప్ప నాట్యం వీక్షించడం అందరి అదృష్టం అని అన్నారు.

అనంతరం. శార్వాణి కూచిపూడి నృత్యాలయం గురువు డాక్టర్ భార్గవి ఫ్రేమ్ ను అభినందిస్తూ, భారతీయ సాంప్రదాయ కళ అయిన కూచిపూడి నృత్యంలో, వందల మందికి శిక్షణనిచ్చి చిన్నారులను తీర్చి దిద్దడం గొప్ప విశేషం అని, కళ పట్ల వాళ్ల చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు, చిన్నారులను ప్రోత్సహిస్తున్న వారి ఒక్క తల్లితండ్రులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియ చేసారు.



### మానవత్వం చాటుకున్న

## బెల్లంపల్లి పోలీసులు, మున్సిపల్ సిబ్బంది

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

ఓ అనాధ శవానికి అంత్యక్రియలు జరిపి బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణం కాల్ టాక్స్ ఏరియాలో గత కొన్నేళ్లుగా ప్లాస్టిక్ కవర్లు ఏరుకుంటూ రోడ్లపై నిద్రిస్తూ పల్లపు రాజు అనే వ్యక్తి జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం రామకృష్ణ థియేటర్ ఎదురుగా రోడ్డుపై రాజు పడిపోయి ఉండడంతో అక్కడే ఉంటున్న ఒక మహిళ గమనించి 100కు డయల్ చేశారు. స్పందించిన బెల్లంపల్లి టూ టౌన్ కానిస్టేబుల్ సిహెచ్ రాజీవ్ రతన్, హొంగార్డ్ సంపత్ ఘటన స్థలానికి చేరుకొని రాజు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. రాజుకు సంబంధిత వ్యక్తులు ఎవరు లేకపోవడంతో మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు. రాజు మృతదేహానికి పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంప్రదాయబద్ధంగా అంతక్రియలు జరిపి మానవత్వం చాటుకున్నారు.

### ఎమ్ఎల్‌సి ఎన్నికల ఓటింగ్ సరళిని

## పరిశీలించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ (మావల )ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ - కరీంనగర్- నిజామాబాదు మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కొరకై కార్యకర్తలకు ఉత్తేజపరుస్తూ అదిలాబాద్ టౌన్ లో గల సరస్వతీ నగర్ పోలింగ్ బూత్, భుక్తాపూర్,తిరుపల్లి , డైట్ గ్రౌండ్ , హ్యాండ్ క్యాప్ కాలనీల్లో ఉన్న పోలింగ్ బూత్ లను పర్యవేక్షించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కేంద్రం వద్దనే ఉండాలని ఓటు వేయడానికి వచ్చే ఓట్లరకు ఓటింగు విధానం పైన అవగాహన కల్పించాలని కోరారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కుదురుపాక సురేష్, వెంకటేష్, రేండ్ల రాజన్న, గౌతమ్, అడేల్లు తదితరులు పాల్గొన్నారు.